వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 8 : వేసవిలో ఎండలు పెరిగినందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. మండలంలోని చిన్నరామన్‌చర్లలో గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరిగినందున ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు వీలైనంత వరకు ఎండలో తిరగకూడదని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. ఎంపీడీవో రఘు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్, కారోబార్ శ్యామల పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

చలివేంద్రంలో ఆర్డీవో వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్ : స్థానిక తహసిల్ కార్యాలయంలో సోమవారం ఆర్డీవో డీఎస్ వెంకన్న చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి నేపథ్యంలో వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే వారి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల 13న పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయని, చలివేంద్రాన్ని ఉపయోగించుకునే వారికి ఎన్నికల తేదీని గుర్తు చేసి, వారు ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ విజయకుమార్, ఎలక్షన్ డీటీ రాజేశ్‌కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, సీనియర్ అసిస్టెంట్ సత్యం, మహిపాల్ రెడ్డి, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి

నిరుద్యోగుల అభ్యున్నతికే శిక్షణ శిబిరాలు

- పోటీ పరీక్షల్లో చేయూతకు సర్కారు సహకారం
- కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 8 : నిరుద్యోగుల అభ్యున్నతికి సర్కారు చేయూతనివ్వడంతోపాటు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు. గ్రూప్ 1, 2, 3, 4తోపాటు ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ అభ్యర్థులు ఉచిత శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్)లో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు మూడు నెలలు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శిబిరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్‌లో గ్రూప్ 1, ఆగస్టులో గ్రూప్ 2 ఉద్యోగాలతోపాటు ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున ప్రభుత్వం ఈ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. అభ్యర్థులు వీటికి రెగ్యులర్‌గా హాజరుకావడంతోపాటు రోజువారీ కరంట్ అఫైర్స్ కోసం దినపత్రికలు చదవాలని సూచించారు. అభ్యర్థులు తాము ఎంచుకున్న ఉద్యోగ లక్ష్యాన్ని ఆత్మవిశ్వాసంతో సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి, నిర్వాహకులు కవిత, సీహెచ్ రాంనర్సయ్య, అనిల్ పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న షేక్‌రిజ్వాన్‌బాషా

సీ శాట్ ఉచిత శిక్షణ గడువు పొడిగింపు

రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యూపీఎస్సీ, సీశాట్-2025 ఎంట్రెన్స్ పరీక్షకు హాజరయ్యే నిరుద్యోగ మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించడానికి ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ఈ నెల 22వ తేదీ వరకు పొడిగించారు. ఈ మేరకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సాధారణ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు www.imreistelangana.cgg.gov.in లేదా మైనార్టీ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, జామియా నిజామియా కాంప్లెక్స్, 3వ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపిక మెరిట్ ఆధారంగా జరుగుతుందని, మహిళలకు 33.33 శాతం, అన్ని రిజర్వ్ కేటగిరిలతోపాటు దివ్యాంగులకు 5శాతం సీట్లు కేటాయించారని తెలిపారు. దరఖాస్తు చేసిన వారికి ఈనెల 28వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో రమాదేవి

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి

లింగాలఘనపురం, ఏప్రిల్ 8 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై టీచర్లు, ఆయాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి సూచించారు. మండలంలోని కళ్లెంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులకు నెలకు 16 కోడిగుడ్లు, 2.5కిలోల బాలామృతం అందించాలని కోరారు. మూడు నుంచి ఆరు ఏళ్లలోపు వారికి రోజూ భోజనం, కోడిగుడ్డు, స్నాక్స్ అందించాలన్నారు. 7నెలల నుంచి ఆరేళ్ల వయసున్న వారిని నెలకోసారి బరువు చూసి ఆరోగ్య విషయాలపై తల్లులకు అవగాహన కలిగించాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ అంగన్‌వాడీ టీచర్లు గౌసియా, రేణుక, శారద పాల్గొన్నారు.

అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

మహ్మద్ ఖాజాబీ(ఫైల్)

దేవరుప్పుల, ఏప్రిల్ 8: మండలంలోని సీతారాంపురానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి మహ్మద్ ఖాజాబీ(55) అనారోగ్యంతో మృతిచెందారు. కొడకండ్ల తహసీల్ ఆఫీస్‌లో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందారని స్థానికులు తెలిపారు. సీతారాపురంలో వీఆర్ఏగా విధులు నిర్వర్తించిన ఆమె గత ప్రభుత్వంలో అటెండర్‌గా పదోన్నతి లభించింది. దీంతో కొడకండ్ల తహసీల్దార్ ఆఫీస్‌లో ఆమె విధులు నిర్వర్తిస్తున్నారు. ఖాజాబీ మృతి సమాచారం తెలుసుకున్న కొడకండ్ల, దేవరుప్పుల తహసీల్దార్లు అంజయ్య, హుస్సేన్, ఉద్యోగులు సందర్శించి నివాళులర్పించారు. దేవరుప్పుల ఎంపీపీ బస్వ సావిత్రి, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బస్వ వెంకన్న, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వరికెల రతన్, సహృదయ అనాథ వృద్ధ శరణాలయం నిర్వాహకులు యాకూబీ, చోటూ దంపతులు సంతాపం తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకన్న

ఎన్నికల విజయవంతానికి సహకరించాలి

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 8 : పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో డీఎస్ వెంకన్న అధికారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏసీపీతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎస్‌వీఈఈపీ విధానంలో ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఆర్ భీమ్‌శర్మ, నియోజకవర్గంలోని తహసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రజలకు 'క్రోధి' శుభాలందించాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 8 : ఉగాది సందర్భంగా తెలుగువారి క్రోధి నామ సంవత్సరం ప్రజలందరికీ శుభాలందించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో వెలువరించిన ఉగాది తెలుగు క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగువారికి ఉగాది పండుగ ఎంతో విశిష్టమైందన్నారు. జనగామ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక అధ్యక్షుడు శ్రీనాథ్ శ్రేష్టి, సభ్యుడు ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు తాళ్ల సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, గుర్రం నాగరాజు, జూకంటి శ్రీశైలం, మసిఉర్ రెహమాన్, ఉల్లెంగుల సందీప్ పాల్గొన్నారు.

ఉగాది పంచాంగం ఆవిష్కరణ

విశ్వబ్రాహ్మణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జనగామలోని ఆంజనేయస్వామి ఆలయంలో తెలుగు సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. సిద్ధాంతి బ్రహ్మశ్రీ రాళ్లబండి లంకేశ్వరాచార్యులుతో గణించిన శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగాన్ని ఆ సంఘం వ్యవస్థాపకుడు కొక్కొండ జగదీశ్వరాచార్యులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు మారోజు మల్లికార్జున్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లనాగుల రాజు, పానుగంటి రామమూర్తి, శ్రీధర్, ఆంజనేయచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా కేంద్రంలోని శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం జ్యోతిష్య పండితుడు డాక్టర్ మోహన కృష్ణ భార్గవ రచించి ప్రచురించిన శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గజ్జెల నర్సిరెడ్డి, జక్కా నర్సిరెడ్డి, కందాడి మల్లారెడ్డి, యెలసాని కృష్ణ మూర్తి, రాంబాబు, పాశం శ్రీశైలం, నాగరాజు, ఉమాకర్, ఉపేందర్, పూర్ణచందర్, వేణుగోపాల్, రవి, సిద్ధి మల్లారెడ్డి, వరలక్ష్మి, అలివేలు, జ్యోతి, శ్యామల, విజయలక్ష్మి, శైలజ పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఎమ్మెల్యే పల్లా పరామర్శ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 8 : జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ ఏరియాకు చెందిన ఓ పత్రికలో పనిచేసే జర్నలిస్టు బొమ్మగాని శ్రీకాంత్‌గౌడ్ మాతృమూర్తి నిర్మల(65) వడదెబ్బకు గురై సోమవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా

కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 8 : ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చేదు, తీపి, పులుపు, వగరు, కారం, ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని పేర్కొన్నారు. క్రోదినామ సంవత్సరంలో అందరికీ శుభాలు కలుగాలని పేర్కొన్నారు. జీవితంలో వచ్చే కష్ట సుఖాలను షడ్రుచుల ఉగాది పచ్చడి రూపంలో తీసుకొని ప్రతిఒక్కరూ ఆయురారోగ్యాలతో మరింత ముందుకెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 8 : వనిత క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరానికి ఆత్మీయంగా వీడ్కోలు పలుకుతూ, శ్రీక్రోది నామ సంవత్సర ఉగాదికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, పులిహోర వంటకాలను తయారు చేసి స్వీకరించారు. పలువురికి చీరలతో పాటు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదంశెట్టి వరూధిని, డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, అనూజ, నాగమణి, రవీందర్, రాధాకృష్ణ, సంతోష్, భిక్షపతి పాల్గొన్నారు.

పాఠశాలల్లో..

జిల్లా కేంద్రంలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. బాలాజీనగర్ ఎస్‌పీఆర్ కిడ్స్ స్కూల్‌తో పాటు మృదుల కిడ్స్ పాఠశాలలో పండుగ విశిష్టతను తెలిపేలా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి ఉపాధ్యాయులు పిల్లలందరికీ రుచి చూపించారు. ఈ వేడుకల్లో చిన్నారులు సంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి ఆట-పాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కీర్తి వీరేందర్, కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్స్ శోభారాణి, తడకపల్లి సునీత, ఉపాధ్యాయులు నవ్య, సంధ్య, స్వర్ణలత, హర్షిత, ప్రియాంక, రేణుక, ఉమ పాల్గొన్నారు.

ఉగాది వేడుకల్లో పాఠశాల విద్యార్థులు

12న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 8 : అండర్-14, 16, 18, 20 జిల్లా స్థాయి మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను ఈనెల 12న స్థానిక ధర్మకంచ మినీస్టేడియంలో నిర్వహించనున్నారు. వివరాలను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి సూర్యాపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ నెల 12న ఉదయం 9 గంటలకు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులు గంగిశెట్టి మనోజ్‌కుమార్, ఆవుల అశోక్, వంచ చంద్రశేఖర్‌రెడ్డిని సంప్రదించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మృతురాలి కుటుంబానికి చేయూత

ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

లింగాలఘనపురం, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 2005- 2006 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు మృతురాలి కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే... మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల సంగీత 2005-2006 సంవత్సరంలో పదో తరగతి చదివింది. కొద్ది నెలల క్రితం ఊపిరితిత్తుల వ్యాధితో మృతి చెందింది. సంగీతకు ముగ్గురు కూతుళ్లుండగా, భర్త కిశోర్ ఆర్థికంగా చితికిపోయారు. ఈ నేపథ్యంలో మృతురాలి కుటుంబానికి పూర్వ విద్యార్థులు రూ.27,700 పోగు చేసి బ్యాంకులో డిపాజిట్ చేసిన పత్రాలను సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గూటం నరేందర్, అల్వాల అరవింద్, పడిదె కిషన్, శనిగచర్ల మంజుల, వంగ సుధీర్, ఏదునూరి వెంకటేశ్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి పాఠశాల వద్ద మాట్లాడుతున్న కలెక్టర్

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 8: ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ (స్టేషన్) పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఆమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులపై వారితో చర్చించారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కంపౌండ్‌వాల్, గేట్ ఇతర వసతులపై ఆరా తీశారు. వీటిని పక్షం రోజుల్లో పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. అనంతరం కోమల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథకు సంబంధించిన పైపులైన్ పనులను పరిశీలించారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. గ్రామపంచాయతీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఈవో రాము, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్‌ను కిడ్నాప్ చేసిన వ్యక్తికి రిమాండ్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 8 : ఎలక్ట్రీషియన్‌ను కిడ్నాప్ చేసిన వ్యక్తికి రిమాండ్ విధించిన ఉదంతం జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ పట్టణం నాగులకుంట ఏరియాకు చెందిన కరుణాకర్ తన ఇంట్లో కరెంట్ రిపేరింగ్ కోసం ఎలక్ట్రీషియన్ ఆకారం శ్రీనివాస్‌ను గత నెల 31న ఇంటికి తీసుకెళ్లాడు. రిపేరింగ్ పనులు పూర్తయి శ్రీనివాస్ వెళ్లిపోయాక, తన ఇంట్లో ఉన్న రూ.12,600 నగదు కనిపించడం లేదని, ఆ డబ్బులు ఎలక్ట్రీషియన్ చోరీ చేశాడని ఆరోపించాడు. ఈ క్రమంలో ఎలక్ట్రీషియన్ శ్రీనివాస్ తను చోరీ చేయలేదని, కావాలంటే తనపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరడంతో కరుణాకర్ పీఎస్‌కు వెళదాం రమ్మని నమ్మించి, అతడిని తన ఇంట్లో రోజంతా కిడ్నాప్ చేసి ఉంచాడు. శ్రీనివాస్‌ను అక్రమంగా బంధించడమే గాక నిజం ఒప్పుకోవాలని ఇనుప రాడ్‌తో గాయపర్చినట్లు సీఐ తెలిపారు. ఖాళీ ప్రామిసరీ నోట్‌పై ఎలక్ట్రీషియన్ శ్రీనివాస్ సంతకాన్ని బలవంతంగా కరుణాకర్ తీసుకున్నట్లు విచారణలో బహిర్గతమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కరుణాకర్‌పై అర్బన్ ఎస్సై సృజన్ కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రఘుపతిరెడ్డి వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wardens (Female)-4, Telecallers-2, Attractive Salary for deserved candidates. Contact: SUVIDYAA Jr. College, for girls, Nakkalagutta, HNK, Cont: 8885599155, 8885599166,
NTW-323235

CHANGE OF NAME

★I, SADANANDAM MIYYAPURAM, R/o. 2-50, Tekumatla, Jayashankar Bhupalpally-506 356, T.S. Changed My Name as SADANANDAM MIYAPURAM, S/o. Miyapuram Shankaraiah.
NT-328970

★I, HARISH KUMAR MIYYAPURAM, R/o. 2-50, Tekumatla, Jayashankar Bhupalpally-506 356, T.S. Changed My Name as MIYAPURAM HARISH KUMAR, S/o. Sadanandam Miyapuram.
NT-328970

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

తిరుమలనాథస్వామి ఆలయంలో నేడు పంచాంగ శ్రవణం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 8 : నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం స్థానిక తిరుమలనాథస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు, రామానుజ చార్యులు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. గోలి శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఉందన్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని శ్రీరాముడి కల్యాణ శుభలేఖలను ఆవిష్కరించనున్నట్లు వివరించారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న స్థానికులు

వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 8 : మండలంలోని చాగల్లులో దాత సహకారంతో వాటర్ ప్లాంటును పునః ప్రారంభించినట్లు వాటర్ ప్లాంట్ కమిటీ చైర్మన్, స్టేషన్ ఘన్‌పూర్ బార్ అసిసోసియేషన్ ప్రెసిడెంట్ కనకం రమేశ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చాగల్లులో పదేళ్ల క్రితం ఎంపీ నిధుల నుంచి రూ.5లక్షలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అయితే దానిని నడిపించకపోవడంతో మిషనరీ దెబ్బతింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రత్యేకాధికారి, స్థానికుడైన ఇనుగాల చిత్తరంజన్‌రెడ్డి అందించిన సాయంతోపాటు బాలవికాస సహకారంతో వాటర్ ప్లాంటును పునరుద్ధరించినట్లు కనకం రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కందుకూరి వెంకట్‌రెడ్డి, గాండ్ల మల్లికార్జున్, ఇనుగాల నర్సింహారెడ్డి, కమిటీ బాధ్యులు కత్తెరసాల సంజీవ, సభ్యులు భాస్కుల ఎల్లయ్య, భూర్ల యాదగిరి, రవీందర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తరిగొప్పుల, ఏప్రిల్ 8: మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు తాళ్లపల్లి బక్కయ్యగౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందాడు. మృతుడి కుమార్తె అంజలి స్నేహితులు స్పందించి మృతుడి కుటుంబానికి తమవంతు చేయూతనందించారు. బక్కయ్యగౌడ్ కుటుంబ సభ్యులకు సోమవారం రూ.10,116 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాజు, సంపత్, సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంజీఎంలో పనిచేయని డిజిటల్ ఎక్స్‌రే మిషన్

- మూడు రోజులైనా చేపట్టని మరమ్మతులు
- ఇబ్బంది పడుతున్న రోగులు

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 8 : ఎంజీఎం దవాఖాన అధికారుల నిర్లక్ష్యం పేదలకు శాపంగా మారుతున్నది. హాస్పిటల్‌లో డిజిటల్ ఎక్స్‌రే మిషన్ పనిచేయక మూడు రోజులు అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో క్షతగాత్రులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రేడియాలజీ విభాగంలోని డిజిటల్ ఎక్స్‌రే మిషన్‌తో సుమారు 200 నుంచి 250 ఎక్స్‌రేలు తీస్తుంటారు. ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఎక్స్‌రే మిషన్ మొరాయించడంతో సేవలు నిలిచిపోయాయి. కాగా, అధికారులు మరమ్మతు చేయించడం లేదు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రోగులు, అటెండెంట్లు కోరుతున్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

శ్రీశైలం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యశస్వినీరెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్ 8: మండలంలోని తీగారం గ్రామానికి చెందిన బైకాని శ్రీశైలం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన నేపథ్యంలో సోమవారం మృతుడి కుటుంబాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పరామర్శించారు. శ్రీశైలం చిత్రాపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బైకాని ఐలేశ్, రాజేశ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బేతి కుమారస్వామి పాల్గొన్నారు.

'విద్యుత్ ఏఈని సస్పెండ్ చేయాలి'

విద్యుత్ ఏఈ నిర్లక్ష్యంతో మండలంలోని తీగారంలో షాక్‌కు గురై మరణించిన బైకానీ శ్రీశైలం కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శ మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. మృతుడి భార్యకు విద్యుత్‌శాఖలో శా